# భూమికోసం



సంచిక : 2 నవంబరు - 2007

***పేదలకు, పేదల గురించి పని చేసే కార్యకర్తలకు భూమి హక్కులకు సంబంధించిన చట్టాలు వాటిలోని సమస్యలు, మారుతున్న పరిస్థితులు-సూచనలను అందించే ఉద్దేశంతో భూమి కోసం ప్రచురణను చేపట్టాం. మొదటి సంచికలో అసైన్‌మెంట్ భూముల (బదలాయింపు నిషేధ) చట్టం, ప్రభుత్వం దానికి తెచ్చిన సవరణ సంబంధిత అంశాలను పొందుపరిచాం. ఈ సంచికలో అటవీ భూముల సమస్యలు ముఖ్యంగా తరతరాలుగా గిరిజనుల అనుభవంలో ఉన్న భూములను రిజర్వు ఫారెస్టు భూములుగా మార్చి వారి మనుగడనే ప్రశార్థకం చేస్తున్న చర్యలు, వాటికి సంబంధించిన చట్టాలు, కార్యకర్తలు చేయవలసిన ప్రయత్నాలు అందిస్తున్నాం. ఈ సంచికలోని విషయాలను అధ్యయనంతో పాటు పి.ఎస్. అజయకుమార్ తన క్షేత్ర స్థాయి అనుభవాలను జోడించి రూపొందించారు.***

## అటవీ భూమి సమస్యలు

మన రాష్ట్రంలో ఆ మాటకొస్తే దేశంలోనే అటవీ భూములది అతి పెద్ద సమస్య. అడవిలో వున్న ప్రతిదీ విలువైనదే. భూమి సారవంతమైనది. ఆ భూమి లోపల వుండే ఖనిజాలు, భూమిపైన వుండే "కలప" (చెట్లు), ఆ చెట్ల నుండి వచ్చే ఫలసాయం అత్యంత విలువైనవి. దీనితోపాటు అడవులకీ, పర్యావరణానికి, ఒక అవినాభావ సంబంధం వుండటం, భూగోళ అస్తిత్వానికి ఆధునిక జీవనశైలి ప్రమాదకరంగా మారడం వంటి అంశాలు అటవీ భూ సమస్యను మరింత సంక్లిష్టంగా మార్చేశాయి.

అటవీ భూములకు సంబంధించిన నిర్ణయాలు జాతీయ పరిధిని దాటిపోయాయి. దీనితో స్థానికంగా వచ్చే ఒక చిన్న సమస్య పరిష్కారం కూడా సాధ్యంకాని పరిస్థితి తయారయ్యింది. అటవీ భూముల హక్కుల గుర్తింపులో ఆదివాసీలకు చారిత్రక అన్యాయం జరిగిందని భారత ప్రభుత్వం అంగీకరించడానికి 60 సంవత్సరాలు పట్టింది. అటవీ హక్కుల బిల్లును రూపొందించారేగాని అదింకా నోటిపై కాలేదు. ఈలోగా దానికి వ్యతిరేకంగా జాతీయంగా, అంతర్జాతీయంగా భారీ ప్రచారం ఒకటి మొదలయ్యింది.

అటవీ భూములకు సంబంధించిన సమస్యలు కేవలం ఆదివాసీలకు సంబంధించినవి మాత్రమే కాదు. ఆదివాసీ ప్రాంతాలకు బైట కూడా లక్షలాది ఎకరాల అటవీ భూములు వున్నాయి. భూసమస్యలపై పనిచేసే సామాజిక కార్యకర్తలు ఏదో ఒక సందర్భంలో ఈ సమస్యను ఎదుర్కొంటూనే వుంటారు. ఈ సమస్యలను అర్థం చేసుకోవాలంటే మనం అడవులలో రకాలు, వాటికి సంబంధించిన చట్టాల చారిత్రక నేపథ్యం, వివిధ సమస్యల స్వభావం తెలుసుకోవాలి.

### అడవులలో రకాలు:

అడవి అనగానే మన మనోఫలకంపై ఒక దృశ్యంచోటుచేసు కుంటుంది. దట్టంగా, ఏపుగా పెరిగిన రకరకాల చెట్లు, చేమలు, వన్యమృగాలు, ఆదివాసీలు మనకు వెంటనే గుర్తుకు వస్తారు.



కాని చట్టం నిర్వచనంలో అడవులు మూడు రకాలుగా వున్నాయి. అవి: 1. రిజర్వు అడవులు, 2. రక్షిత (ప్రొటెక్టెడ్) అడవులు, 3. డీమ్డ్ (ఉద్దేశించిన) అడవులు. తరచి చూస్తే 1, 2 రకాలే చట్టంలో కనిపిస్తాయి. మూడవ రకం అడువులు ఒక మధ్యస్త దశను మాత్రమే సూచిస్తాయి. వీటిని మరింత తెలుసుకోవడానికి ముందు చట్టాల నేపథ్యం తెలుసుకుందాం.

## చారిత్రక నేపథ్యం:

### 1800 నుండి 1967 వరకు:

అడవులపై బ్రిటిష్ ఇండియా విధానాలను దక్షిణ భారత దేశమే ప్రభావితం చేసింది. మలబారు అడవులలో టేకు లభ్యతను అంచనావేసి దాని పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలను సూచించడానికి 1800లో బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమీషన్‌ను నియమించడంతో కథ మొదలయ్యింది.

అడవి "సంపద"ను అంచనా వేయడానికి, దాన్ని ప్రభుత్వానికి "ఆస్తి"గా మార్చడానికి తీసుకోవలసిన చర్యలకోసం 1805లో మరో కమీషన్‌ను వేశారు.

ఒక భూభాగాన్ని అడవిగా ప్రకటించడానికి (దానిపై అటవీ శాఖ ద్వారా ప్రభుత్వం గుత్త హక్కులు పొందడానికి) మద్రాసు ప్రభుత్వం 1882 మద్రాసు అటవీ చట్టాన్ని రూపొందించింది. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటంతో ఒక సవరణ ద్వారా దీన్ని ఆంధ్రరాష్ట్ర అటవీ చట్టం 1882గా మార్చారు. ఇదే అవసరం కోసం హైదరాబాద్ (నైజాం) రాష్ట్రంలో '1867 హైదరాబాద్ అటవీ చట్టం' వచ్చింది. 1900, 1916లో సవరణలు చెందుతూ చివరిగా 1945 నాటికి హైదరాబాద్ అటవీ చట్టంగా స్థిరపడింది.

అడవుల గుర్తింపు ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం భారతీయ అటవీచట్టం, 1927ను రూపొందించింది. బహుశా స్వంత అటవీ చట్టాలు చేయని రాష్ట్రాలు (ప్రావిన్సెస్), కేంద్రపాలిత ప్రాంతాలు, ఇతర సంస్థానాల కోసం దీన్ని చేసినట్లు వున్నారు. ఇప్పుడు మనకి 3 అటవీ చట్టాలు లెక్కతేలాయి. అవి: 1. మద్రాసు (తదుపరి ఆంధ్రా) అటవి చట్టం 1882, 2. హైదరాబాద్ అటవీ చట్టం 1945, (3) భారతీయ అటవీ చట్టం 1927. సారాంశంలో ఇవన్నీ ఒకటే.

**అటవీ భూములు**

**అటవీ భూమి మిలియన్ హెక్టార్లు**

| | 1946-47 | 1950-51 | 1986-87 |
|---|---|---|---|
| ప్రభుత్వం | 26.16 | 53.82 | 66.65 |
| వ్యక్తిగత, ఉమ్మడి (కమ్యూనిటీ) | 13.78 | 14.20 | 08.53 |

ఆధారం - అటవీ చట్టాలు ఎ. కృష్ణ

1956 నవంబరు 1న తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాలు కలసి "ఆంధ్రప్రదేశ్"గా ఏర్పడటంతో 1882 ఆంధ్రా అటవీ చట్టం, 1945 హైదరాబాద్ అటవీ చట్టాలను కలిపి, ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 1967ను రూపొందించారు.

## 1967 అటవీ చట్టం:

ఇది సెటిల్‌మెంట్ చట్టం. ఏదైనా ఒక భూఖండాన్ని రిజర్వు లేదా ప్రొటెక్టెడు అడవిగా (అక్కడ చెట్లు వున్నాయా లేదా అనేది అప్రస్తుతం) ప్రకటించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఇది అధికారం ఇస్తుంది.

### ప్రాథమిక ప్రకటన:

రిజర్వు అడవి ప్రాంతంగా ప్రకటించ దలుచుకున్న భూభాగాన్ని పేర్కొంటూ దాని సరిహద్దులను స్థూలంగా వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాజపత్రం (గజిట్)లో చట్టంలోని సెక్షన్ 4 అనుసరించి ఒక ప్రకటన (నోటిఫికేషన్) ఇస్తుంది. రిజర్వు ఫారెస్టుగా ప్రకటించేందుకు ఉద్దేశించిన భూములనే "డీమ్డ్ ఫారెస్ట్" అంటారు.

గజిట్ ప్రకటనలు సాధారణ ప్రజలకు అందవు. ఇవి కలెక్టరు కార్యాలయానికి చేరతాయి. కొన్నిసార్లు సంబంధిత మండల ఆఫీసుకు కూడా రావచ్చు. రెవెన్యూ కార్యాలయ సిబ్బందికి దయవుంటే నోటీసు బోర్డుకు పెడతారు.

కాని వాటినెవరూ పట్టించుకోరు. ఆ భూమిలో వున్న పేదలకెవరికీ ఈ విషయం తెలీదు. సాధారణంగా ఈ భూములు ప్రభుత్వ బంజరువై వుంటాయి. అక్కడక్కడ వ్యక్తుల పట్టా భూములు వుండవచ్చు. అభ్యంతరాలపై విచారణ చేసే అధికారి ఎవరో మొదటి ప్రకటనలోనే ప్రభుత్వం తెలియచేస్తుంది. అతను/ఆమెను ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసరు అంటారు.

మనం రక్షిత (ప్రొటెక్టెడ్) అడవులు అనే కేటగిరి గురించి కూడా పైన చెప్పుకున్నాం. ప్రభుత్వానికి చెందిన అడవులు లేదా బంజరు

భూములను కూడా ఇదే చట్టం సెక్షన్ 24ను అనుసరించి ప్రొటెక్టెడ్ ఫారెస్టులుగా ప్రభుత్వం ప్రకటించవచ్చు. చట్టపరంగా అడవులను ఈ కింది విధంగా క్రోడీకరించుకోవచ్చు: 1967 ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టాన్ని అనుసరించి సెక్షన్ 4 ప్రాథమిక ప్రకటన ఇచ్చిన భూమి డీమ్డ్ ఫారెస్ట్, సెక్షన్ 15 కింద ప్రకటన ఇచ్చిన భూములు "రిజర్వు ఫారెస్టులు", సెక్షన్ 24 అనుసరించి ఇచ్చినవి "ప్రొటెక్టెడ్ ఫారెస్టు"లు.

### అటవీ భూమి సమస్యలు:

అటవీ భూమిని సాగుచేస్తూ అనుభవంలో వున్న పేదలకు పట్టాలు ఇప్పించడంలో అటవీశాఖతో సాధారణంగా ఈ కింది సమస్యలు వస్తుంటాయి.

1. పట్టాలు అడుగుతున్నది అటవి భూమి కాబట్టి ఇవ్వడానికి వీలులేదని అటవీశాఖ అభ్యంతరాలు పెడుతుండటం.
2. రెవెన్యూ శాఖ తన భూమిగా భావించి పట్టా ఇస్తుంది. అటవీశాఖ అది మాది అంటుంది. ఇది సరిహద్దుల సమస్య.
3. అడవులు నరికేసారనో, అక్రమంగా అటవీ భూములలోకి ప్రవేశించారనో కేసులు పెడుతూ వుంటారు.
4. అసలు "అటవీ భూమి" అని ఫారెస్టు అధికారి చెప్పేది (సరిహద్దులు, స్థలం) నిజమో, కాదో నిర్ధారించుకునే అవకాశం వుండకపోవడం (వారు ఏది అడవి అంటే అదే నమ్మవలసి రావడం).
5. ఒక భూభాగం "అడవి" అయినా అది ఏ రకానికి చెందిన అడవి, అందులో స్థానికులకు ఎలాంటి హక్కులు వుంటాయో తెలియక పోవడం.
6. అటవీశాఖకు సంబంధించిన పాలన, ముఖ్యమైన విషయాలు, నిర్ణయాలు సాధారణ ప్రజలకే కాదు ఇతర ప్రభుత్వ శాఖలకు తెలియక పోవడం (సమాచారం గోప్యంగా వుంచడం).

### బైటకు రాని సమాచారం:

సాగు భూములను రెవెన్యూ శాఖ, అటవీ భూములను అటవీశాఖ పర్యవేక్షిస్తూ వుంటాయి. సమాచారాన్ని దాచిపెట్టి వుంచడమే ఈ రెండింటికీ అధికారం, ఆదాయం. సంక్లిష్టంగా వుండే పాలన ప్రక్రియలు, ఒక పట్టాన అర్థంకాని చట్టాలు సాధారణ ప్రజలకే కాదు, చదువుకున్న వారికి కూడా కొరుకుడు పడవు.

అయితే క్రమంగా రెవెన్యూశాఖ సంగతులు బైటకి వస్తున్నాయి. పలు సంఘాలు, సంస్థలు, వ్యక్తులు చేస్తున్న కృషి అందుకు కారణం. కానీ, అటవీ భూమి వ్యవహారాలు ఇప్పటికీ గోప్యంగానే వున్నాయి. వారు నందంటే నంది, పందంటే పంది. దీనిని ఛేదించవలసిన బాధ్యత మనపై వుంది.

ఉదాహరణకి రాష్ట్ర ప్రభుత్వం కట్టి తీరాలను కుంటున్న పోలవరం ప్రాజెక్టులో సుమారుగా 7500 ఎకరాల రిజర్వు ఫారెస్టు మునిగిపోతుంది. దీనికి ప్రతిగా రెవెన్యూ పోరంబోకులను సేకరించమని రాష్ట్ర ప్రభుత్వం కొన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. విశాఖ జిల్లాలో ఈవిధంగా 2 వేల ఎకరాల సేకరణకు సిద్ధమయ్యారు. ప్రతిపాదించిన భూములు వున్న గ్రామాలలో ప్రజలకు, పంచాయితీలకు ఈ సంగతి తెలీనే తెలీదు. అంతెందుకు 18 జిల్లాలలో ఫారెస్టు సెటిల్‌మెంటు కోర్టులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అందులో భాగంగా విజయనగరం జిల్లా పాచిపెంట మండలం బ్లాకును రిజర్వు ఫారెస్టుగా ప్రకటిస్తూ 26 జూన్, 2007 తేదిన గజిట్ నోటిఫికేషన్ వచ్చింది. కాని స్థానిక ఆదివాసీ గ్రామాలకు ఆ సంగతి తెలీదు. అందుచేత ఒక భూమి అడవిగా మారే చట్ట ప్రక్రియను ముందుగా అవగాహన చేసుకోవాలి.






## రెవెన్యూ - ఫారెస్టుల శాఖకు తేడా

నిజానికి రెవెన్యూ, అటవీశాఖలు రెండూ భూములనే అజమాయిషీ చేస్తాయి. 1967 (అంతకు ముందు 1882) అటవీ సెటిల్ మెంట్ చట్టాల ద్వారా ప్రత్యేకించబడిన (అటవీ) ప్రాంతాలపై అటవీ శాఖ పెత్తనం కలిగి వుంటే రెవెన్యూ శాఖ 1948 జమీందారీ రద్దు చట్టం, ఇనాముల రద్దు చట్టం వంటి రెవెన్యూ సెటిల్‌మెంట్ చట్టాల ద్వారా ప్రత్యేకించబడిన (వ్యవసాయ) ప్రాంతాలపై పెత్తనం కలిగి వుంటుంది. రెవెన్యూ శాఖ సగం న్యాయశాఖ అయితే, అటవీశాఖ సగం పోలీసుశాఖ. రెండింటికి భూమే ప్రధానమైనా వాటి ప్రాథమిక పాలన "యూనిట్లు" వేరు. అందుకే వీటిని అర్థం చేసుకోవాలి.

**రెవెన్యూ గ్రామం - ఫారెస్టు బ్లాకు:** రెవెన్యూ శాఖ పాలనకు ప్రాథమిక యూనిట్ ఒక రెవెన్యూ గ్రామం. దాని సమస్త రికార్డులు, కార్యకలాపాలు రెవెన్యూ గ్రామంతో ప్రారంభమై ముగుస్తాయి. అటవీశాఖకు ప్రాథమిక పాలన యూనిట్ ఒక "బ్లాకు". ఒక "బ్లాకు" ఒకే రెవెన్యూ గ్రామంలో వుండాలని లేదు. ఒకటి కంటే ఎక్కువ రెవెన్యూ గ్రామాలకు, మండలాలకు కూడా విస్తరించి వుండవచ్చు. రెవెన్యూ, అటవీశాఖల సరిహద్దు వివాదాలకు, అవి ఒక పట్టాన తేలకపోవడానికి కూడా ఇది కారణం. అందుచేత అటవీ భూములను గురించి మాట్లాడే ప్రతి సందర్భంలో అది ఏ బ్లాకుకు చెందుతుంది, దాని పేరు ఏమిటి, దాని ఫారెస్టరు ఎవరు, ఏ రేంజి, డిఎఫ్ఓ ఎవరు, అనే ప్రశ్నలు వేసుకోవాలి. రేంజరు ఒక రకంగా తాశీల్దారు సమాన హోదాకు చెందితే, డిఎఫ్ఓ రెవెన్యూలోని ఆర్‌డిఓతో సమానం.

**ఎలా మొదలు పెట్టవచ్చు:** అటవీ భూ సమస్యలలో ముందుగా మనం తెలుసుకోవలసింది బ్లాకు పేరు, అది రిజర్వు ఫారెస్టా, ప్రొటెక్టెడ్ ఫారెస్టా, డీమ్డ్ ఫారెస్టా అని.

**నోటిఫికేషన్ సంపాదించాలి:** పైన తెలిపిన ఏ రకం అడవైనా దానికి ఖచ్చితంగా గజిట్ నోటిఫికేషన్ వుంటుంది. డీమ్డ్ ఫారెస్టు అయితే 4 (ప్రాథమిక) నోటిఫికేషన్ వుంటుంది. అందులో గ్రామం లేదా గ్రామాల పేర్లు, ప్రతిపాదిత బ్లాకుకు సంబంధించిన సరిహద్దులు, విస్తీర్ణం వుంటాయి. అదే రిజర్వు ఫారెస్టు అయితే సెక్షన్ 15 కింద ఇచ్చిన గజిట్ నోటిఫికేషన్ వుంటుంది. (ఉదాహరణకు ఒక నోటిఫికేసన్ నమూనా 11వ పేజీలో జతపరిచాం.) అందులో రిజర్వు చేసిన బ్లాకు విస్తీర్ణం, ఆ బ్లాకుకు సంబంధించిన కొలతలు (ఫారెస్టు కేరెన్స్ మధ్య దూరం) వుంటాయి. వీటితోపాటు ఫారెస్టు సెటిల్‌మెంట్ అధికారి గుర్తించి నమోదు చేసిన స్థానిక ప్రజల హక్కులు ఉదాహరణకు కాలిదారి, అటవీ దారి, పురాతన దేవాలయాలు, చెరువులు, నీటి వనరులు, పచ్చిక మేపుకొనే హక్కులు వగైరా ఉంటాయి. రిజర్వు అయిన ప్రతి బ్లాకుకు ఒక పటం కూడా వుంటుంది. అదే విధంగా ప్రొటెక్టెడ్ ఫారెస్టు అయితే సెక్షన్ 24 కింద ఇచ్చిన గజిట్ నోటిఫికేషన్, పటం ఉంటాయి. సమాచార హక్కు చట్టం ద్వారా సంబంధిత డిఎఫ్ఓ నుండి ఇవన్నీ మనం పొందవచ్చు.

**క్షేత్రస్థాయిలో ఏం చేయవచ్చు:** అటవీబ్లాకు నోటిఫికేషన్, పటం సంపాదించడం ద్వారా బ్లాకు చుట్టూ వున్న రెవెన్యూ, శివారు గ్రామాలను గుర్తించవచ్చు. వివాదం ఎటువైపు ఉందో ఆ గ్రామం రెవెన్యూ, గ్రామ పటాలనూ సంపాదించాలి. బ్లాకు పటం, గ్రామ పటాలను దగ్గిరపెట్టుకొని వివాదంలో వున్న భూమి అటవీశాఖ వాళ్లు అంటున్నట్లు నిజంగా వాళ్ళ బ్లాకు పరిధిలోకి వెళుతుందా లేక రెవెన్యూ సర్వే నెంబర్లలో ఉందో ఒక అంచనాకు రావచ్చు. తద్వారా మన వాదన సరిగ్గా వున్నదీ లేనిదీ తెలుసుకొనే అవకాశం వుంటుంది. అవసరమైన అన్ని రికార్డులను మీరే సంపాదించి ప్రాథమిక పరిశీలన చేసి వచ్చే నిర్ణయాలకు నైతిక శక్తి ఎక్కువ వుంటుంది. మీ వాదనలను రెవెన్యూ, అటవీశాఖ అధికారులకు బలంగా వినిపించగలుగుతారు. ❑

**సర్వే సమస్యలు:** *భూమిని కొలతవేసి హద్దులు నిర్ధారించడం, విస్తీర్ణం లెక్కించడం ఒక సాంకేతిక (టెక్నికల్) ప్రక్రియ. దానికి ప్రత్యేక నైపుణ్యాలు, శిక్షణ కావాలి. అంతేకాకుండా రెవెన్యూ, అటవీశాఖలు తమ భూభాగాల హద్దుల నిర్ధారణకు వాడే గుర్తులు (సర్వేరాళ్లు), సర్వే పద్ధతులు వేరుగా వుంటాయి. రెవెన్యూశాఖ భూమి కొలతకు సర్వే చైను, క్రాస్‌స్టాఫ్ అనే సాధనాలను, ఆంధ్రాలో ఎఫ్ఎంబి, తెలంగాణలో టిప్పన్ అనే రికార్డును ఉపయోగిస్తుంది. అటవీశాఖకు ఇది పనికిరాదు. వాటి 'బ్లాకు'లు చాలా పెద్దవి. (ఒకసారి వందల ఎకరాలలో వుంటాయి.) ఒక ఫారెస్టు దిమ్మ (కేరెన్స్) నుండి మరోదానికి సరిహద్దు రేఖ ఎన్ని డిగ్రీలు వుందో (15 సెక్షన్) నోటిఫికేషన్‌లో వుంటుంది.*

*ఈ రెండింటిని (రెవెన్యూ, అటవీ) కలిపి భూమి సరిహద్దులు నిర్ణయించడంలో ఇరువురూ ఆసక్తి చూపరు. ఎందుకంటే ఒకరి పద్ధతి మరొకరికి తెలీదు. (6, 7 పేజీలో వున్న పటం చూడండి.)*

## అటవీశాఖ నిర్మాణం

ముఖ్యమంత్రి

↑

పర్యావరణం, అటవీ శాఖ మంత్రి

↑

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

↑

ముఖ్య కార్యదర్శి, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ

↑

ముఖ్య ప్రధాన అటవీ సంరక్షణాధికారి (పిసిసిఎఫ్) (2)+(1)+1

↑

అదనపు ముఖ్య ప్రధాన అటవీ సంరక్షణాధికారి (10)+(1)

&

ప్రధాన అటవీ సంరక్షణాధికారి (పిసిఎఫ్) (11)

↑

అటవీ సంరక్షణాధికారి (సిఎఫ్)

(ప్రాంతాల వారీగా 12, విభాగాల వారీగా 12)

↑

డివిజనల్ అటవీ అధికారి (డిఎఫ్ఓ)

(ప్రాంతాల వారీగా 48, విభాగాల వారీగా 40)

↑

సబ్ డివిజనల్ అటవీ అధికారి (56)

↑

అటవీ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ) (420)

↑

ఉప అటవీ రేంజ్ అధికారి (1644)

↑

అటవీ బీట్ అధికారి (ఎఫ్బిఓ) (2870)

↑

సహాయ బీట్ అధికారి (1444)

(ఇతర కార్యాలయ సిబ్బంది (వివిధ స్థాయిలలో 2982))



## అటవీశాఖ అధికారుల విధులు, బాధ్యతలు

**ముఖ్య ప్రధాన అటవీ సంరక్షణాధికారి (పిసిసిఎఫ్):** ఒకరు అటవీ శాఖకు అధిపతిగా ఉండి ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ శాఖ మొత్తం కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంటారు. మరొకరు వన్యప్రాణుల విభాగంలో వన్యప్రాణుల చీఫ్ వార్డెన్‌గా ఉంటూ దీనికి సంబంధించి ప్రభుత్వంతో సమన్వయం చేస్తుంటారు. వన్యప్రాణుల రక్షణ, జీవ వైవిధ్యత సంరక్షణ వంటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంటారు.

**అదనపు ముఖ్య ప్రధాన అటవీ సంరక్షణాధికారి:** వివిధ విషయాలకు అధిపతులుగా ఉంటారు, ఆ స్థాయి కార్యాలయాలకు అధిపతులుగా ఉంటారు.

**అటవీ సంరక్షణాధికారి (సిఎఫ్):** 12 ప్రాంతాలకు (ఒక్కొక్క ప్రాంతంలో 2-3 జిల్లాలు ఉంటాయి, ఆదిలాబాద్, ఖమ్మం అటవీ ప్రాంతాలలో ఆయా జిల్లాలు మాత్రమే ఉన్నాయి) అధిపతులు, పిసిసిఎఫ్ కార్యాలయాలతో సమన్వయం, బడ్జెటు నియంత్రణ, ప్రణాళికలకు బాధ్యత.

**డివిజనల్ అటవీ అధికారి (డిఎఫ్ఓ):** జిల్లా అధిపతి. అటవీ రక్షణ బాధ్యత, పనులు అమలు నిర్వహిస్తారు. ఉత్పత్తుల అమ్మకం చేపట్టాలి. జిల్లా యంత్రాంగంతో సమన్వయం. జిల్లాలో అడవుల బట్టి మరొక అధికారి ఉంటారు.

**సబ్ డివిజనల్ అటవీ అధికారి:** అడవుల రక్షణ, యాజమాన్యం, పనుల పర్యవేక్షణలో డివిజనల్ అటవీ అధికారికి సహాయం.

**అటవీ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ):** అటవీ రక్షణ, పనుల అమలు, పర్యవేక్షణ చేపట్టాలి. వీరికింద 4-6 అటవీ డివిజన్లు ఉంటాయి. అట్టడుగు స్థాయి స్వతంత్ర కార్యాలయం ఇదే.

**డిప్యూటీ అటవీ రేంజ్ అధికారి:** 3-5 అటవీ రేంజ్‌లకు బాధ్యత, (సుమారుగా 100-150 చదరపు కిలోమీటర్లు) అటవీ రక్షణ, పనుల అమలు, పర్యవేక్షణ.

**అటవీ బీట్ అధికారి:** అడవిలో పహరా తిరుగుతూ రక్షణ బాధ్యత చేపట్టడం, వీరి పరిధిలో 30 చదరపు కిలోమీటర్ల అడవి ఉంటుంది. పనుల అమలుకు బాధ్యత.

**సహాయ బీట్ అధికారి:** అటవీ బీట్ అధికారికి సహాయ పడటం. ❑

# మీ గ్రామంలో రిజర్వు అడవి సరిహద్దును

## రిజర్వ్ ప్రకటన, పటం (ఫీల్డ్ బుక్)లో కింద సూచించి

ప్రజలకు అనుమతించిన హక్కులు, అవకాశాలు రిజర్వ్ ప్రకటనలో వివరంగా ఉం
నమోదు చేయవలసి ఉంటుంది. అలా నమోదు చేయించుకోవడానికి ఈ గుర్తులు, ఫీ

## రిజర్వ్ అడవికి సరిహద్దులు - అనుమతించిన అవకాశాల

ఫారెస్టు యాక్టు 15వ సెక్షన్ ప్రకారం వెలువరించిన ప్రకటనలో రిజర్వ్ ఫారెస్టు సరిహ
చాలా ముఖ్యమైన విషయం.

రిజర్వ్ ప్రకటనలో (రిజర్వ్ బ్లాక్ నోటిఫికేషన్) రిజర్వ్‌యొక్క హద్దుల చెక్కుబందీలు (
కూడ వివరింపబడి ఉంటాయి. రిజర్వు ఫారెస్టులోని దోవలను ఉపయోగించు హక్కుల
వగైరా) ఉపయోగించుకోవలసిన పద్ధతులు, రిజర్వు ఫారెస్టులోని ఫలసాయములమీ
వాటిని ఉపయోగించు పద్ధతులు అన్నీ ఈ ప్రకటనలో అతి విపులముగా నమోదుచేయ

| అటవీశాఖ రిజర్వు ఫారెస్టు సరిహద్దుల వెంబడి ఈ బురుజులను నిర్మిస్తుంది | |
|---|---|
| 1. నిడివిరాళ్ల బురుజులు | Flagstone Cairns |
| 2. గచ్చుతోకట్టబడిన బురుజులు | Masonry Cairns |
| 3. మట్టి బురుజులు | Earthern Cairns |
| 4. పలకరాళ్ల లేక గుండురాళ్ల బురుజులు | Rough Stone Cairns |
| 5. మధ్య బురుజులు | Intermediate Cairns |




ఫారెస్టు సరిహద్దు గుట్టమీ
ఎదుటివైపు కొయ్య (Cairn

## రిజర్వ్ పట





# సూచించే దిమ్మలను (కైరన్) గుర్తించండి

## ిన గుర్తుల ద్వారా ఆయా ప్రదేశాలను గమనించండి

ాయి. వివిధ చట్టాల ద్వారా కొత్తగా ఇచ్చిన హక్కులను, అనుమతులను ఈ ప్రకటనలో ్ బుక్‌ను అర్థంచేసుకోగల పరిజ్ఞానం, ప్రజలకు, అధికారులకు ఉపయోగపడుతుంది.

**ు:**

ాద్దుల వివరాలు ఉంటాయి. ఈ సరిహద్దులను ఎల్లప్పుడు మంచి స్థితిలో ఉంచుకొనుట

ిచ్చితమైన స్థలం) వివరించడమేగాక, ఆ అడవిలో రైతులకు ఏర్పరచిన హక్కులు, బాధ్యతలు ు, రిజర్వు ఫారెస్టులోని కొన్ని కొన్ని ప్రదేశాలను (అనగా గుళ్లు, మసీదులు, యాత్రా స్థలాలు ుగల హక్కులు, రిజర్వు అడవిలో ఏవైన వ్యవసాయ క్షేత్రములున్నచో దానిమీద హక్కులు, ుడి ఉంటాయి.



ఫారెస్టు సరిహద్దు గుట్టమీద వెనుకవైపు కొయ్య (Cairn)

| రిజర్వ్ పటంలో రంగులు | |
|---|---|
| Green | Reserve boundary |
| ఆకుపచ్చ | రిజర్వు సరిహద్దు |
| Blue | Water, river, tank, sea |
| నీలం | నీరు, నది, చెరువు, సముద్రము మొదలైనవి |
| Red | Roads, constructions, temples |
| ఎరుపు | రస్తాలు, రోడ్లు, రాతికట్టడములు, దేవాలయములు మొదలైనవి |

## ంలో గుర్తులు


చెరువు



సర్వేనెంబరు


బయలు ప్రదేశం (ఓపెన్ ప్లేస్)


రిజర్వ్ సరిహద్దు


రిజర్వ్ సరిహద్దులో కైరన్

| లోదొడ్డి రిజర్వ్ బ్లాక్, ఏలేశ్వరం రేంజి, రాజవొమ్మంగి మండలం - అనుమతించిన దారులు, వనరులు |
|---|
| సాధారణంగా 5.48 మీటర్ల వెడల్పున బండ్లదారి, 1.83 మీటర్ల వెడల్పున కాలిదార్లు |
| ✪ పాకవెల్తినుండి అనంతగిరి కాలిదారి ✪ కిమ్మిలిగడ్డ - అనంతగిరి కాలిదారి ✪ పాకవెల్తినుండి కిమ్మిలిగడ్డ కాలిదారి ✪ కిమ్మిలిగడ్డనుండి బొరకపల్లి కాలిదారి ✪ కిమ్మిలిగడ్డనుండి రాజవొమ్మంగికి బండ్లదారి ✪ ఏడువంపులలొద్దిలోగల మూడు ఊటలనుండి కిమ్మిలిగడ్డ - అమ్మిరేకుల గ్రామస్థులు నీరుతెచ్చుకునే అవకాశం. |




# 1967 అటవీ చట్టం ఏం చెబుతోంది

ఈ చట్టంలో 10 అధ్యాయాలు 72 సెక్షన్‌లు వున్నాయి. సబ్ సెక్షన్, వివరణలతో కలుపుకొని 68 సెక్షన్‌లు వున్నాయి. ముఖ్యమని భావించిన వాటిని కింద ఇచ్చాం. పూర్తి వివరాలకు చట్టాన్ని పరిశీలించాలి.

**సెక్షన్ 1:** చట్టం పేరు, విస్తృతి

**సెక్షన్ 2:** నిర్వచనాలు

**సెక్షన్ 3:** రాష్ట్ర ప్రభుత్వానికి ఏ భూభాగాన్నైనా రక్షిత (రిజర్వు) అడవిగా ప్రకటించే అధికారం

**సెక్షన్ 4:** ఏదైనా ఒక భూ భాగాన్ని రిజర్వు అటవీగా ప్రకటించదలుచుకున్నప్పుడు ముందుగా ఇచ్చే ప్రాథమిక (నోటిఫికేషన్) ప్రకటన

**సెక్షన్ 5:** సెక్షన్ 4 అనుసరించి ప్రాథమిక ప్రకటనకు విచారణ అనంతరం సెక్షన్ 15 అనుసరించి ఇచ్చే ఆఖరి (రిజర్వు అడవుల) ప్రకటనకు మధ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ కోర్టు ఎట్టి వ్యాజ్యాన్ని స్వీకరించకూడదు.

**సెక్షన్ 6:** "అభ్యంతరాలను" (4వ ప్రకటనపై) ఆహ్వానిస్తూ ప్రభుత్వం నియమించిన ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారి ఇచ్చే ప్రకటన.

**సెక్షన్ 7:** ప్రాథమిక ప్రకటన (సెక్షన్ 4), రిజర్వు ఫారెస్టు ప్రకటన (సెక్షన్ 15)కు మధ్య ఏ వ్యక్తికీ ఎటువంటి హక్కులు లభించవు.

**సెక్షన్ 8:** ఫారెస్టు సెటిల్‌మెంట్ అధికారి విచారణ

**సెక్షన్ 9:** ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారికిగల అధికారాలు

**సెక్షన్ 10:** కొన్ని హక్కులు, క్లయిములు (ఉదాహరణకు కాలి బాట, పశువుల మేత, వగైరా) గురించి పరిశీలన

**సెక్షన్ 11:** పైన తెలిపినటువంటి క్లయిములపై సెటిల్‌మెంట్ అధికారి ఇచ్చే ఉత్తర్వులు

**సెక్షన్ 12:** కొన్ని "హక్కు"లకు ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారి నిర్ణయించే నష్టపరిహారాలు

**సెక్షన్ 13:** ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారి ఇచ్చే ఉత్తర్వులపై అప్పీళ్ళు

**సెక్షన్ 14:** న్యాయవాదిని పెట్టుకొనే అవకాశం

**సెక్షన్ 15:** రిజర్వు ఫారెస్ట్ ప్రకటన

**సెక్షన్ 16:** సెక్షన్ 6 అనుసరించి అభ్యంతరాలు చెప్పుకోవడానికి ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారి ఇచ్చిన గడువు దాటిపోయాక రిజర్వు ఫారెస్టు ప్రకటన (సెక్షన్ 15)కు ముందు అభ్యంతరాలు తెలుపుకొనేహక్కు.

**సెక్షన్ 17:** గుర్తించబడిన హక్కులు తప్ప మరేవిధమైన హక్కులు రిజర్వు ఫారెస్టుకు వర్తించవు.

**సెక్షన్ 18:** సెక్షన్ 11 ద్వారా సెటిల్‌మెంట్ అధికారి ఇచ్చిన ఏ హక్కును ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా అన్యాక్రాంతం చేయకూడదు. చేసినా అది చెల్లదు.

**సెక్షన్ 19:** రిజర్వు ఫారెస్టుల గుండా వెళ్ళే రహదార్లు, కాలిబాటలు, నీటితోవలకు ప్రత్యామ్నాయాలు వున్నపుడు లేదా కల్పించినపుడు ప్రభుత్వ అనుమతితో వాటిని డిఎఫ్ఓ (డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసరు) మూసివేయవచ్చును.

**సెక్షన్ 20:** రిజర్వు అడవులలోకి అక్రమంగా ప్రవేశించినవారికి, లేదా నష్టపరిచినవారికి విధించే శిక్ష

**సెక్షన్ 21:** అశ్రద్ధ వల్లగాని లేదా నిర్లక్ష్యంవల్లగాని రిజర్వు అడవులకు ఎవరైన ప్రమాదాన్ని కలిగిస్తే ప్రభుత్వం నిర్ణయించిన కాలపరిమితి వరకు అన్నిరకాల హక్కులను తాత్కాలికంగా రద్దు చేయవచ్చు.

**సెక్షన్ 22:** రక్షిత అడవిలో హక్కులు కల్పించబడిన ఏ వ్యక్తయినా విధిగా అటవీ పోలీసు అధికారులకు సహకరించాలి.

**సెక్షన్ 23:** ఒక ప్రకటన (నోటిఫికేషన్) ద్వారా రిజర్వు అడవినిగాని లేదా అందులో కొంత భాగానికిగాని "అవి రిజర్వు అడవులు" కాదని ప్రకటించవచ్చు..

**సెక్షన్ 24:** ప్రభుత్వానికి చెందిన అడవులు లేదా బంజరు భూము లను రక్షిత (ప్రొటెక్టెడ్) అడవులుగా ప్రకటించటం.

❑

# అటవీ సెటిల్‌మెంట్స్ - 18 జిల్లాల అనుభవాలు




రాష్ట్ర ప్రభుత్వం 18 జిల్లాల్లో ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్లను నియమించి సుమారుగా 24 లక్షల ఎకరాల భూములను రిజర్వు ఫారెస్టులుగా ప్రకటించే పనిని ప్రారంభించింది.

మన రాష్ట్రంలో భూపోరాట ఉద్యమాలు ఒక వైపు ఉధృతంగా సాగుతుండగా చాపకింద నీరులా ఈ ప్రక్రియ సాగిపోతూ వుండటం, దీనిపై పార్టీలు, సంఘాలు, సంస్థలు దృష్టిసారించక పోవడం విచారకరం. వేలాది ఎకరాలలో పేదలకు హక్కులు కల్పించడానికి అందివచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవడం, ఆనక గుండెలు బాదుకొని, గొంతు చించుకోవడం ఒక అలవాటుగా మారింది. ఆంధ్రప్రదేశ్ అటవీచట్టం 1967 అనుసరించి మన రాష్ట్రంలో సుమారుగా 22 లక్షల ఎకరాలను రిజర్వు ఫారెస్టులుగా మార్చటానికి ప్రాథమిక ప్రకటన ఇచ్చారు. 2 దశాబ్దాలు గడుస్తున్నా ఎక్కడవేసిన గొంగళి అక్కడే వుంది. ప్రస్తుత ప్రభుత్వం వీటిని రిజర్వు ఫారెస్టులుగా మార్చే ప్రక్రియను వేగవంతం చేయడానికి 18 జిల్లాలలో ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్లను నియమించింది. వీళ్ళు పనిచేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో భూ సామాజిక కార్యకర్తలుగా మన పాత్ర ఎంతో వుంది.

### కోనేరు కమిటీ ఏం చెప్పింది:

కోనేరు రంగారావు కమిటీ తన నివేదికలో 9వ అధ్యాయం 9.33 సూచనలో ఈ సమస్యను వివరంగా చర్చించింది. అదే నివేదికలో జిల్లాల వారీగా ప్రాథమిక ప్రకటన ఇచ్చిన భూముల వివరాలు ఇచ్చింది. ప్రాథమిక ప్రకటన ఇచ్చిన భూములలో కనీసం 50శాతం భూములు ఆదివాసీ, పేదల స్వాధీన అనుభవంలో వున్నాయని కమిటీ అభిప్రాయపడింది; అంటే 12 లక్షల ఎకరాలు. సాగు అను భవంలో వున్న పేదల భాగస్వామ్యం లేకుండానే ఇవి రిజర్వు ఫారెస్టులుగా మారిపోతుండటం నిజంగా బాధాకరం.

**చట్ట ప్రక్రియ:** రిజర్వు ఫారెస్టుగా మార్చదలుచుకున్న భూభాగపు గుర్తించదగ్గ (కొండగుర్తులు) హద్దులతో సెక్షన్ 4 అనుసరించి ప్రాథమిక ప్రకటన ఇస్తారు. ఆ ప్రకటనలోనే విచారణ నిర్వహించే ఫారెస్టు సెటిల్‌మెంట్ అధికారిని పేర్కొంటారు.

ప్రాథమిక ప్రకటన జారీ అయిన వెంటనే ఆ భూమిని అటవీశాఖ "వన భూమిగా" క్లయిం చేయడం ప్రారంభిస్తుంది. దీనినే వారు "డీమ్డ్ (ఉద్దేశించిన) ఫారెస్ట్" అంటారు.

ప్రభుత్వం ఇచ్చిన ప్రాథమిక ప్రకటనకు, ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారి విచారణ పూర్తిచేసి ఆఖరుగా ఇచ్చే సెక్షన్15 అనుసరించి రిజర్వు ఫారెస్ట్ ప్రకటనకు మధ్య ఈ భూములపై (అంటే ప్రాథమిక ప్రకటన ఇచ్చిన భూములపై) కేసులను సివిల్ కోర్టులు విచారణకు స్వీకరించకూడదు (సెక్షన్ 5). ఎటువంటి హక్కులు సంక్రమించవు. కొత్తగా ఇళ్లను నిర్మించడం, వీటిపై తోటలు పెంచడం, సాగుకోసం భూమిని శుభ్రం చేయడం, వ్యాపారం కోసం లేదా నిర్మాణం కోసం చెట్లను నరకడం వంటివి చేయకూడదు. కొత్తగా ఎవరికి పట్టాలు ఇవ్వకూడదు (సెక్షన్ 7).

### విచారణ ఎప్పటిలోగా ?

రిజర్వు ఫారెస్టుగా మార్చే ఉద్దేశంతో ప్రాథమిక ప్రకటన ఇచ్చిన తరువాత, ఫారెస్టు సెటిల్‌మెంట్ అధికారి "అభ్యంతరాలు" తెలియచేసుకోమని కోరుతూ స్థానిక భాషలో జిల్లా గజిట్‌లో ప్రకటన ఇస్తారు. అభ్యంతరాలు చెప్పుకోవడానికి ఆరునెలల నుండి ఒక సంవత్స రం (సెక్షన్ 6 (డి)) కాల పరిమితి వుంటుంది. ఈ ప్రకటనను మండల కేంద్రం, గ్రామ పంచాయితీలలో వుంచాలి.

సెటిల్‌మెంట్ అధికారి ఇచ్చిన గడువులోగా స్థానిక ప్రజలు, వ్యక్తులు తమ అభ్యంతరాలను దాఖలు చేసుకోవాలి. అభ్యంతరం (క్లయింలు) పెట్టినవారు వాదులుగా, అటవీశాఖ ప్రతివాదిగా సెటిల్‌మెంట్ కోర్టు కేసు విచారణ చేసి అవార్డు ప్రకటిస్తుంది. దీంతో విభేదించే పార్టీ ఎవరైనా జిల్లా కోర్టులో అప్పీలు చేసుకోవచ్చు.

అయితే అసలు సమస్య ఎక్కడవుందంటే, అభ్యంతరాలు చెప్పుకోవడానికి కాలపరిమితిని నిర్దేశించిన చట్టం, విచారణ పూర్తి చేయడానికి ఎలాంటి కాలపరిమితిని నిర్ణయించలేదు. అంటే ప్రాథమిక ప్రకటన వచ్చిన తరువాత, సెటిల్‌మెంట్ అధికారి ఎప్పుడైనా అభ్యంతరాలు కోరవచ్చు. అభ్యంతరాలకు గడువు ముగిసిన తరువాత ఎప్పుడైనా తదుపరి విచారణ చేపట్టవచ్చు. భూమిపై హక్కుల నిర్ధారణ జరగకపోయినా అటవీశాఖ సాగుదార్లను వేధిస్తుంది, కేసులు పెడుతుంది. ఎలాంటి హక్కులు

రాకుండా "సైంధవుడిలా" అడ్డుపడుతుంది.

సెటిల్‌మెంట్ అధికారి ఇచ్చిన గడువు దాటిన అభ్యంతరాలను సెక్షన్ 16ను అనుసరించి దాఖలు చేసుకోవచ్చు. అటువంటి అభ్యంతరాలను విచారణకు స్వీకరించి తీరాలని ఏమీ లేదు. అధికారి విచక్షణా అధికారంపై ఆధారపడి వుంటుంది. ఒకవేళ విచారణకు స్వీకరించాలని ఆయన తీసుకున్న నిర్ణయాన్ని కావాలనుకుంటే అటవీశాఖ హైకోర్టులో "ఛాలెంజ్" చేయగలదు.

### సెటిల్‌మెంట్ అధికారి అధికారం:

ప్రభుత్వం ఇచ్చిన ప్రాథమిక ప్రకటనపై విచారణ జరిపి సెటిల్‌మెంట్ అధికారి ఇచ్చే తీర్పునకు చాలా విలువ వుంది. 1908 సివిల్ కోర్టు ప్రొసీజరు అనుసరించి న్యాయమూర్తులకు వుండే అధికారాలన్నీ ఆయనకు వుంటాయి.

ఆయన "క్లయిము"లను విచారించి, అటవీశాఖ అభ్యంతరాలను కూడా పరిశీలించి, క్లయిం మొత్తాన్ని తిరస్కరించగలడు లేదా అంగీకరించగలడు. అంతేకాక భవిష్యత్తు రిజర్వు ఫారెస్టు బ్లాకులో కొన్ని సాముదాయక హక్కులను కల్పించనూగలడు.

సెటిల్‌మెంటు అధికారి ఒక క్లయిమును అంగీకరించి, ఆ భూమిని మినహాయిస్తూ ఉత్తర్వులు ఇస్తే ఇక ఆ భూమి అడవి నిర్వచనం కిందకు రాదని హైకోర్టు నిర్ధారించింది (రాజగోపాల్‌రెడ్డి మరియు జిల్లా కలెక్టరు, చిత్తూరు 1995(5) ఎఎల్‌డి 586).

### ఫారెస్టు బ్లాకు పటం నమూనా




### ఏం చెయ్యాలి ?

జిల్లాలవారిగా సెక్షన్ 4 ప్రకారం నోటిఫికేషన్ ఇచ్చిన భూముల వివరాలు తీసుకోవాలి (ఇదే సంచికలో వివరాలు ఇచ్చాం). జిల్లా కలెక్టరు కార్యాలయాలలో వున్న ఫారెస్టు సెటిల్‌మెంట్ అధికారిని స్వయంగా కలుసుకొని మాట్లాడి వారి నుంచి బ్లాకుల వారిగా

### అల్తి బ్లాకు కథ

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం అటవీరేంజ్ పరిధిలోని "అల్తి" బ్లాకును రిజర్వు ఫారెస్టుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిఒఎం ఎస్‌నెం. 2006 ఎఫ్ఎఎల్ఎం తేది 13-9-1963న ప్రాథమిక ప్రకటన (సెక్షన్4) ఇచ్చింది. ఈ బ్లాకు విస్తీర్ణం 2953 ఎకరాలు. దీని చుట్టూ 17 ఆదివాసీ గూడాలు వున్నాయి.

ప్రాథమిక ప్రకటన ఇచ్చిన 8 సంవత్సరాల తరువాత అంటే తేది 30-6-1971న ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారి అభ్యంతరాలు కోరుతూ ప్రకటన (సెక్షన్ 6) ఇచ్చారు. ప్రజలకు ఆయన ఇచ్చిన గడువు ఒక సంవత్సరం, అంటే 1972.

కాని ఏ విచారణ జరగలేదు. ఇపుడు ప్రభుత్వం ఒక ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారిని నియమించింది. ఆయన ఈ బ్లాకును రిజర్వు ఫారెస్టుగా మార్చే ప్రక్రియను ప్రారంభించారు. అంటే "అల్తి" బ్లాకు ప్రాథమిక ప్రకటన ఇచ్చిన 44 సంవత్సరాల తరువాత, సెక్షన్ 6 నోటిఫికేషన్ ఇచ్చిన 35 సంవత్సరాల తరువాత తాపీగా విచారణకు సిద్ధమయ్యారు.

ఈ మధ్యకాలంలో ఏం జరిగింది? అల్తి బ్లాకుకు చెందిన 2953 ఎకరాలను తన భూమేనని అటవీశాఖ 17 గ్రామాల ఆదివాసీలను వేధిస్తూనే వుంది. ఆ భూములను తరతరాలుగా సాగుచేస్తున్న ప్రజలకు హక్కులు రాకుండా అడ్డుకోవడమేకాదు, కొందరిపై ఆక్రమణదారులంటూ కేసులు కూడా పెట్టింది.

ఏ అభ్యంతరాలపై విచారణ? జరిగిందేదో జరిగిపోయిందనుకుందాం. మన ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారి ఏ అభ్యంతరాల మీద విచారణ చేస్తారు? ఇప్పుడు కొత్తగా వచ్చే అభ్యంతరాలపైనా? కాదు 1971-1972 మధ్యలో "అల్తి" బ్లాకుపై అప్పటి ప్రజలు ఎవరైనా అభ్యంతరాలు దాఖలు చేసివుంటే (గింటే) వాటిపైన.

## NOTIFICATIONS BY GOVERNMENT

### ENVIRONMENT, FORESTS, SCIENCE AND TECHNOLOGY DEPARTMENT

*(For.- I)*

KUNTAM BIT. I EXTENTION FOREST BLOCK IN PACHIPENTA MANDAL OF VIZIANAGARAM DISTRICT DECLARED AS A RESERVED FOREST.

*[G.O.Ms.No. 68, Environment, Forests, Science and Technology (For-I), 26th June, 2007.]*

No. 6

In exercise of the powers conferred by Section 15 of the Andhra Pradesh Forest Act, 1967 (Act No. 1 of 1967) the Governor of Andhra Pradesh hereby declares Forest land described in the schedule below. (Delineated in the Map kept in the Office of the Principal Chief Conservator of Forests, Andhra Pradesh, Hyderabad) to be a Reserved Forest with effect from the date of publication of this notification in the Andhra Pradesh State Gazette.

**THE SCHEDULE**

| | | | |
|---|---|---|---|
| (1) | Name of the Revenue District | : | Vizianagaram |
| (2) | Name of the Forest Division | : | Vizianagaram |
| (3) | Name of the Revenue Mandal | : | Pachipenta |
| (4) | Name of the Forest Range | : | Salur |
| (5) | Name of the Forest Block Reserved | : | KUNTAM [illegible] Extension. |
| (6) | Area of the Forest Block Reserved | : | 850.00 Ac./343.98 Hect. (Excluding enclosurers of 343.98 Hect.) |

**Details of Area included in the Forest Block**

| Sl.No. | Name of the Village | Nature of Land | S.F.No. | Extent of S.No. | Extent included in the Forest Block |
|---|---|---|---|---|---|

The Kuntam Bit. I Extension Block was separately surveyed as Forest land and no Survey and Settlement was done by the Agency Survey Unit.

**BOUNDARIES**

**North**: Station No. 1 of the proposed Kuntam Bit.I Extension. Block coincides with Chairn No. 78, (which is a permanent cairm of the Kuntam bit. I Block) The Boundary line runs in easterly direction to station No. 12 with the following bearings and distances.

| Stations From | To | Magnetic bearings in degrees | Distance in Links |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1 | 2 | 143 | 310 |
| 2 | 3 | 174 | 915 |
| 3 | 4 | 84 | 984 |
| 4 | 5 | 98 | 300 |
| 5 | 6 | 101 | 390 |
| 6 | 7 | 96 | 497 |
| 7 | 8 | 54 | 1238 |
| 8 | 9 | 43 | 400 |
| 9 | 10 | 105 | 1100 |
| 10 | 11 | 135 ½ | 362 |
| 11 | 12 | 112 | 670 |

సమాచారం తీసుకోవాలి. ఆ బ్లాకులో ఏ మండలానికి చెందినవి, దానిచుట్టూ ఎన్ని గ్రామాలు ఏమిటో తెలుసుకోవడం పెద్ద కష్టం కాదు.

బ్లాకు వారీగా వివరాలు తెలిస్తే మనకు కావలసిన బ్లాకు 4 నోటిఫికేషన్‌ల కోసం సెటిల్‌మెంటు ఆఫీసరుకు (ఆర్‌టిఐ ద్వారా) దరఖాస్తు చేయవచ్చు. దానిలో బ్లాకుకు ఇచ్చిన హద్దులు, దాని పరిధిలోకి వచ్చిన గ్రామాల వివరాలు వుంటాయి.

బ్లాకుకు సంబంధించిన గ్రామాలలో పర్యటించి ప్రజలకు వివరాలు చెప్పాలి. ఆక్రమణలు/అనుభవదార్లు వుంటే గుర్తించి వివరాలు రాసుకోవాలి. బ్లాకుకు నోటిఫికేషన్ ఇచ్చిన హద్దులను ప్రజలకు వివరిస్తే వారు వెంటనే వాటిని గుర్తుపడతారు. దీని ద్వారా ఒక్కొక్క గ్రామంలో ఎందరు అనుభవదార్లు, ఎంత విస్తీర్ణంలో వున్నారో మనకు తెలుస్తుంది.

స్థానిక ప్రజలకు నోటిఫికేషన్ల గురించి సమాచారం (నూటికి నూరుశాతం) తెలిసి వుండదు. అటవీశాఖ అధికారుల ఆగడాలు మాత్రం మనకు చెపుతారు. ఒక బ్లాకు మొత్తంలో ఎంత మంది వ్యక్తిగత క్లయిందార్లు వున్నారో నిర్ధారించుకోవాలి. ఇవిగాక ఉమ్మడి ప్రయోజనాలు వుంటాయి. ఉదాహరణకు కాలిబాటలు, పుంతదారులు, మేత అవసరాలు, నీటిచలమలను వాడుకొనే అవసరాలు, గుళ్లు, గోపురాలు వంటి పూజా స్థలాలు వంటి వాటి సమాచారం కూడా సేకరించాలి.




చట్టపరంగా అభ్యంతరాలకు ఇచ్చిన గడువు అయిపోయివుంటే సెక్షన్ 16 కింద క్లయిములను (ఉమ్మడి/వ్యక్తిగత) పెట్టించాలి. గ్రామసభ, క్షేత్ర పరిశీలన జరపాలని డిమాండ్ చేయాలి. కేసు విచారణ తేదీలను, క్షేత్ర పర్యటన వివరాలను తెలపాలని డిమాండ్ చేయాలి. గుట్టు చప్పుడుకాకుండా లక్షలాది ఎకరాలను ఏకపక్షంగా రిజర్వు ఫారెస్టుగా మార్చే ప్రక్రియను బహిర్గతం చేయాలి. 1882 ఫారెస్టు చట్టానికి 1967 ఫారెస్టు చట్టం నకలు. దానిలో ప్రజాస్వామిక స్ఫూర్తి లేశమంతైనా లేదు. చట్టంలో సమూల మార్పులకు మనం డిమాండ్ చేయాలి. ❑

## కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు

పలు రాష్ట్రాలలో ఫారెస్టు సెటిల్‌మెంట్ చట్టాల కింద ప్రాథమిక ప్రకటన ఇచ్చేసి, తరువాత విచారణ ప్రక్రియలను పూర్తి చేయటంలేదని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. దశాబ్దాల తరబడి హక్కులను పరిష్కరించకుండా అటవీశాఖ పెత్తనం చేస్తుండటంవల్ల ఫారెస్టు చట్టాలపట్ల ప్రజలలో గౌరవం పోతోందని గ్రహించింది.

ఈ సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వం అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఎల్ఆర్‌నెం. 13-1/90 ఎఫ్‌పి (2) తేది. 18-9-90 మార్గదర్శకాలను అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఇచ్చింది.

వివాదాల పరిష్కారానికి డివిజన్ స్థాయిలో అటవీ, రెవెన్యూ, సంక్షేమశాఖ అధికారులతో త్రిసభ్య కమిటీలు వేయమని ఆదేశించింది. 17 సంవత్సరాలుగా మన రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఆదేశాలను పట్టించుకోలేదు. వీటిని అమలుపరచమని కోనేరు కమిటీ కూడా సూచించింది.

త్రిసభ్య కమిటీలు వేయమని కేంద్రం చెబితే రాష్ట్ర ప్రభుత్వం సెటిల్‌మెంటు అధికారులను నియమించి కథ నడిపిస్తోంది.

## అటవీ సర్కిల్, జిల్లాల వారీగా 4 నోటీఫికేషన్ ఇచ్చి 15వ సెక్షన్ ప్రకారం నోటిఫై చెయ్యని భూముల వివరాలు

| క్ర.స. | సర్కిల్ పేరు | జిల్లా పేరు | ఫారెస్టు బ్లాకులు | విస్తీర్ణం (హెక్టారులో) |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | వరంగల్, తిరుపతి | చిత్తూరు, | 7 | 52,504.38 |
| | | కడప | 2 | 98.89 |
| 2 | శ్రీశైలం | మహబూబ్‌నగర్ | 4 | 2277.49 |
| 3 | కర్నూలు | కర్నూలు, | 4 | 4762.30 |
| | | కడప | 2 | 1704.17 |
| 4 | గుంటూరు | గుంటూరు, | 2 | 219.35 |
| | | ప్రకాశం | 2 | 3454.24 |
| | | నెల్లూరు | 8 | 29719.35 |
| 5 | రాజమండ్రి | పశ్చిమ గోదావరి, | 6 | 4296.13 |
| | | కృష్ణా | 18 | 17105.08 |
| | | తూర్పు గోదావరి | 10 | 18158.39 |
| 6 | వరంగల్ | వరంగల్ | 26 | 117654.49 |
| | | కరీంనగర్ | 7 | 6350.13 |
| 7 | విశాఖపట్నం | విశాఖపట్నం | 45 | 239328.35 |
| | | విజయనగరం | 9 | 37184.68 |
| | | శ్రీకాకుళం | 6 | 22709.19 |
| 8 | అనంతపురం | అనంతపురం | 8 | 3207.00 |
| | | చిత్తూరు | 14 | 54021.00 |
| 9 | హైదరాబాదు | రంగారెడ్డి | 1 | 490.00 |
| 10 | ఆదిలాబాదు | ఆదిలాబాదు | 49 | 209829.64 |
| | | కరీంనగర్ | 1 | 2669.90 |
| 11 | నిజామాబాదు, | నిజామాబాదు | 46 | 42300.63 |
| | మెదక్ | మెదక్ | 71 | 24965.19 |
| 12 | హైదరాబాదు, | రంగారెడ్డి52 | 52 | 15545.77 |
| | నల్లగొండ | నల్లగొండ, | 55 | 410.67 |
| | మహబూబ్‌నగర్ | మహబూబ్‌నగర్ | 22 | 13720.43 |
| 13 | ఖమ్మం | ఖమ్మం | 35 | 68865.00 |
| | | (23) మొత్తం | 495 | 993551.84 |

Book Post

To


**భూమి కేంద్రం**

**వాసన్**

12-13-450, వీధి నెంబరు 1, తార్నాక

సికింద్రాబాదు - 500017

ఫోన్: 040-27015295/27015296, 65284580

Email: wassan@eth.net, Website: www.wassan.org


for private circulation only